ప్రజాశక్తి
మంగళవారం 8 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ వెంకటమురళి

బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలి

- తల్లీబిడ్డల మరణాలు నివారించాలి..
- కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని కలెక్టర్ జె.వెంకటమురళి ప్రజలకు సూచించారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీని కలెక్టర్ జె.వెంకటమురళి పచ్చజెండా ఊపి.. ప్రారంభించారు. ఈ ర్యాలీ స్థానిక పురపాలక సంఘం ఉన్నత పాఠశాల నుండి పాత ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలు, చీరాల మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆరోగ్య శాఖ 'ఆరోగ్యకరమైన ప్రారంభం – ఆశాజనక భవిష్యత్తు' అనే లక్ష్యంతో ముందుకు వెళుతుందని తెలిపారు. జన్మనిస్తూ ఏ తల్లీ చనిపోకూడదని, అదేవిధంగా జన్మిస్తూ ఏ శిశువూ మరణించకూడదని కలెక్టర్ జె. వెంకటమురళి అన్నారు. బాల్య వివాహాలను నిషేధించాలని, పూర్తిగా అరికట్టాలని పేర్కొన్నారు. సరైన వయసు వచ్చిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలన్నారు. సరైన వయసు రాకమునుపే వివాహాలు చేస్తే తల్లికి ప్రసవ సమయంలో ఇబ్బందులు, తల్లికి గానీ, బిడ్డకు గానీ ఆరోగ్యపరమైన, ప్రాణాంతకమైన సమస్యలు వస్తాయని అన్నారు. అమ్మాయికి 21 సంవత్సరాలు, అబ్బాయికి 23 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత ▶ 2లో

గ్యాస్ మోత.. పెట్రో వాత..

- పెట్రోల్, డీజిల్‌పై రూ.2 ఎక్సైజ్ డ్యూటీ
- రూ.50 పెరగనున్న సిలిండర్
- నెలకు గ్యాస్ భారం రూ.2 కోట్లు
- నేటి నుంచి అమలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సామాన్య ప్రజలకు ధరాఘాతం తగిలింది. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు కోలుకోలేని దెబ్బకొట్టింది. పెట్రోల్, డీజిల్‌పై అదనంగా రూ.2 ఎక్సైజ్ డ్యూటీ విధించింది. గ్యాస్ బండపై రూ.50 భారం వేసింది. గ్యాస్ సిలిండర్ల ధరలు పెరగటంతో నెలకు రూ.2 కోట్ల భారం ప్రజలపై పడనుంది. పెరిగిన ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమలులోకి రానున్నాయి.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసేందుకు ఏ మాత్రం వెనుకాడటం లేదు. ప్రజలు ఎక్కువగా వినియోగించే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ కేంద్రం నోటిఫికేషన్ జారీచేసింది. పెట్రోల్, డీజిల్‌పై రూ.2 ఎక్సైజ్ డ్యూటీ విధిస్తూ నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌ను ప్రధానంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఐఒసిఎల్), హిందూస్థాన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్'(హెచ్‌పిసిఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బిపిసిఎల్) వినియోగదారులకు అందజేస్తున్నాయి. ప్రస్తుతం లీటర్ పెట్రోల్ ధర రూ.108.62, డీజిల్ లీటర్ ధర రూ.96.62గా ఉంది. పెరిగిన ధరలతో పెట్రోల్ ధర రూ.110.62, డీజిల్ లీటర్ ధర రూ.98.62 కానున్నాయి. ప్రధానంగా ద్విచక్ర వాహనాలు, కొన్ని రకాల కార్లకు పెట్రోల్ వినియోగిస్తున్నారు. ప్రతి రోజూ పెట్రోల్ వందల లీటర్లు, డీజిల్ వేల లీటర్లలో వినియోగం జరుగుతోంది. ఆటోలు, కార్లు, ట్రాక్టర్లు, లారీలు, ఇతర నాలుగు చక్రాల వాహనాలకు డీజిల్ వినియోగిస్తున్నారు. పెట్రోల్, డీజిల్‌పై రూ.2 ఎక్సైజ్ డ్యూటీ విధించటం పట్ల వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గ్యాస్ భారం రూ.2 కోట్లు

మహిళలు వంటకు నిత్యం వినియోగించే గ్యాస్ సిలిండర్‌పై రూ.50 భారాన్ని కేంద్ర ప్రభుత్వం విధించింది. ఇప్పటివరకు రూ.848 ఉన్న సిలిండర్ ధర ఇక నుంచి రూ.898 కానుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచబోమని ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమి ఇచ్చిన మాటలు నీటమూటలయ్యాయి. ప్రకాశం జిల్లాలో సుమారు 4 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్, ఐఒసిఎల్ కంపెనీల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. గ్యాస్ సిలిండర్‌పై ధర రూ.50 పెంచటంతో జిల్లా ప్రజలపై నెలకు రూ.2 కోట్ల భారం, సంవత్సరానికి 24 కోట్ల భారం పడనుంది. గ్యాస్ సిలిండర్‌పై రూ.50 భారం పెంచటం పట్ల మహిళాలోకం భగ్గుమంటోంది. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరల తగ్గించాలని వారు కోరుతున్నారు.

'పది' తర్వాత 'ప్రైవేటు'కే.!

- ప్రభుత్వ కళాశాలలకు నోచుకోని 'మార్కాపురం'
- ప్రైవేటు ఫీజులు చెల్లించలేక పదోతరగతితోనే చదువు ఆపేస్తున్న పేద విద్యార్థులు

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి ఒట్టిమాటేనని మార్కాపురంలో పరిస్థితులు రుజువు చేస్తున్నాయి. పదోతరగతి తర్వాత ఎవరైనా ఇక్కడ ఉన్నత చదువులు కొనాల్సిందే.. అన్నీ ప్రైవేటు కళాశాలలే దిక్కయ్యాయి. దీంతో పేద కుటుంబాల్లోని విద్యార్థులు చదువులు కొనుగోలు చేయలేక పదోతరగతితో చదువులకు స్వస్తి పలుకుతున్నారు.!

ప్రస్తుతం మార్కాపురం రెవెన్యూ డివిజన్ కేంద్రంగా వెలుగొందుతోంది. ఎప్పటికైనా మార్కాపురం జిల్లా కేంద్రం అవుతుందనే ప్రచారం జరుగుతోంది. మార్కాపురం పట్టణ స్థాయి నుంచి నగర స్థాయికి చేరువలో ఉంది. ప్రభుత్వ విద్యారంగంలో మాత్రం పురోగతి సాధించలేదు. ఈ విషయంలో పాలకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. మొన్నటి వరకు ఇంటర్, డిగ్రీ చదువులకు ఎయిడెడ్ కళాశాలగా కొనసాగిన ఎస్‌వికెపి కళాశాల ప్రస్తుతం నిర్వీర్య దశలో ఉంది. యాజమాన్య అశ్రద్ధ కూడా దీనికి కారణంగా చెప్పొచ్చు. మూడేళ్లుగా విద్యార్థులను చేర్చుకోవడం లేదు. గత ప్రభుత్వంలో ఎయిడెడ్‌లో పనిచేసే టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ప్రభుత్వ కళాశాలల్లోనూ చేరవచ్చని చెప్పడంతో ఇక్కడున్న స్టాఫ్ అంతా ఇతర ప్రభుత్వ కళాశాలల్లో చేరిపోయారు. జీతాలు ఇక్కడే తీసుకుంటున్నా... చదువులు మాత్రం ఇతర కళాశాలల్లో చెబుతున్నారు. ఎస్‌వికెపి కళాశాల యాజమాన్యం కూడా టీచింగ్ స్టాఫ్‌ను భర్తీ చేయడం లేదు. తమకెందుకులే అన్నట్లుగా యాజమాన్యం వ్యవహరిస్తోందనే విమర్శలున్నాయి. రెడ్డి మహిళా కళాశాల నిర్వహణ ప్రైవేటు చేతిలో ఉన్నా... బాలికల వరకు సేవాభావంతో చదువులు కొనసాగిస్తున్నారు.

ఎస్‌వికెపి కళాశాల

ఈ ప్రాంతంలో ఇంటర్, డిగ్రీ, ఆ పైన చదువులన్నీ ప్రైవేటులో సాగాల్సిందే. ప్రైవేటు కళాశాలల్లో చదువులు కొనగలిగిన వారెందరుంటారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులు పదో తరగతి వరకు చదువుకుని చదువుకు ఫుల్‌స్టాప్ పెడుతున్నారు. ఆర్థికంగా ఇబ్బంది లేని వారు ఇక్కడి ప్రైవేటు కళాశాలల్లో లేదా ఇతర నగరాల్లోని కళాశాలల్లో తమతమ పిల్లలను చదివించుకుంటున్నారు.

మార్కాపురం కేంద్రంగా ఇంటర్, డిగ్రీతో పాటు పీజీ కళాశాలలు ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉండాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. గత ప్రభుత్వంలో డిగ్రీ కళాశాల మంజూరైనట్లు అప్పటి ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి ప్రకటించారు. ఆ తరువాత ఏమైందో తెలియదు. 'అందరూ ఎదగాలి... అందరూ చదువుకోవాలి' అనే ప్రభుత్వ నినాదం నిజం కావాలంటే మార్కాపురం ప్రాంతంలో ప్రభుత్వ కళాశాలలు అవసరం. ప్రభుత్వం ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. ప్రైవేటు కళాశాలలకు వత్తాసు పలుకుతున్నట్లుగా ప్రభుత్వ వ్యవహారం ఉందని ఇక్కడి ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నా ప్రభుత్వం మాత్రం ▶ 3లో

బెట్టింగ్ యాప్‌లకు యువకుడు బలి

- తల్లిదండ్రులు మళ్లీ డబ్బులివ్వలేదని మనస్తాపం
- ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

బెట్టింగ్ యాప్స్‌లో జూదానికి అలవాటు పడిన యువకుడు ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మార్కాపురం పట్టణంలోని సాయి బాలాజీ థియేటర్ రోడ్డులో మంగళవారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన కామిశెట్టి నాగరాజు కుమారుడు ఫణీంద్ర (24) గతంలో బెట్టింగ్ జూదానికి అలవాటు పడి.. సుమారు రూ.15 లక్షల అప్పుల్లో కూరుకుపోయాడు. అప్పులిచ్చిన వారి వద్ద నుండి ఒత్తిళ్లు ఎక్కువవడంతో ఆ అప్పును ఫణీంద్ర తల్లిదండ్రులే తీర్చారు. అయినప్పటికీ తీరు మార్చుకోని ఫణీంద్ర మరలా జూదానికి ▶ 3లో

మృతిచెందిన ఫణీంద్ర

సదస్సులో పాల్గొన్న మంత్రి స్వామి

చింతన్‌శివిర్ సదస్సులో మంత్రి స్వామి

8లో

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఎస్.ఓ.పి. 1/2025

షేక్ ఆసన్ కౌసర్ .... పిటీషనరు
వర్సెస్
షేక్ ఆసియా మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు

పై పిటీషనర్ తండ్రి గారు దోర్నాల గ్రామ కాపురస్తుడు షేక్ ఖాజీపీరా ఆర్‌టిసి లో డ్రైవర్‌గా పనిచేస్తూ మరణించినందున, అతని వారసురాలైన పిటీషనర్ ఆమె తాలూకు పి.ఎఫ్. తాలూకు మొత్తం తీసుకొనుటకు వారసత్వ సర్టిఫికెట్ ఇప్పించమని కోరుచూ పిటీషన్ దాఖలు చేసినందున, అందుకు ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టులో తేదీ: 11-04-2025న ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొన వలయును. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 11-04-2025

వల్లపునేని కాశయ్య
పిటీషనరు తరపు అడ్వకేట్
మార్కాపురం,
సెల్: 9441849630.

బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే వివాహం చేయాలన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. ఎవరూ కూడా బాల్య వివాహాలను ప్రోత్సహించకూడదని తెలిపారు. సామాజిక కార్యకర్తలు, అంగన్‌వాడీ, వైద్య శాఖ సిబ్బంది ఎక్కడైనా బాల్య వివాహాలను గమనించిన యెడల జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలన్నారు. జిల్లా యంత్రాంగం సరియైన చర్యలు తీసుకుని వాటిని ఆపడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. గర్భం దాల్చిన వారికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందించే వైద్య సేవలను క్రమం తప్పకుండా ఉపయోగించుకోవాలని చెప్పారు. రక్తహీనత ఉన్నప్పుడు ప్రభుత్వం అందించే మందులను వాడుకొని ఆరోగ్యకరంగా ఉంటూ ఆరోగ్యమైన బిడ్డలకు జన్మనిచ్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. శిశువు జన్మించిన తర్వాత వారికి క్రమం తప్పకుండా మందులను, వ్యాక్సిన్లను సకాలంలో వేయించాలన్నారు. అంగన్వాడీల ద్వారా అందించే న్యూట్రిషన్ ఫుడ్‌ను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాత కాలంలో లాగా ఇంటి వద్ద ప్రసవాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లికి, పిల్లలకు ఎటువంటి ప్రాణ సంకటం రాకుండా ప్రజలందరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సంవత్సరం వైద్యశాఖ ఈ విషయానికి పునరంకితం అయ్యిందని, ఈ విషయమై ప్రజలు పూర్తి అవగాహన పొందాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో బుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

నోటీసు
(Order 21 Rule 52 C.P.C.)
మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 74/2020 in O.S. 252/2017

Chinnachenchani Kasi Reddy ...D.Hr.
Vs
Gopu Ramanaiah @ Ravanaiah .... J.Dr.

To :
J.Dr. - Gopu Ramanaiah @ Ravanaiah,
S/o Chinna Venkateswarlu,
Aged 47 years, Hindu, Milk Business,
Resident of Gottipadiya Village,
Markapur Mandal, Prakasam District.

పై నెంబరు E.P. బాకీని రాబట్టుకొను నిమిత్తం, Garnishee-Special Deputy Collector, Unit No-3, Chinthalapalem, Cumbum Mandal వారి వద్దఉన్న J.Dr. అయిన నీతాలూకు Compesation Amountను జప్తు చేయమని కోర్టులో కోరుతూ నీపైన D.Hr. పైకోర్టులో, పైనెంబరున E.P.ని దాఖలు చేసి యున్నాడు. ఇందు విషయమై నీకు Order 21 Rule 52 C.P.C. ప్రకారం పలుమార్లు నోటీసులు పంపగా, అవి నీకు ముట్టని కారణం చేత ఈ దినపత్రిక నోటీసు ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 29-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పైకోర్టులో నీవు స్వయముగా లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసు కొనవలసినది. లేని యెడల నీపరోక్షమందు E.P.ని విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 29-04-2025

మార్కాపురం
వి.శ్రీనివాసరావు,
అడ్వకేట్, మార్కాపురం.

కోర్టు నోటీసు.
In The Court of the Principal Civil Judge (Senior Division) at : Bapatla.
Creditor. I. P. No.18 of 2022.

Between:
Kalluri Subba Rao @ Bose.......Petitioner
Versus
1. Maddela Ravi Kumar.
2. Gaddam Surendra Babu
..Respondents.

To
R1) Maddela Ravi Kumar, son of Chenchu Rama Rao, Hindu, age 42 years, Paddy Broker, R/o Poondla Village, Bapatla Mandal, Bapatla District, Bapatla JCJC..

నాక్లయింటు అయిన కల్లూరి సుబ్బారావు@ బోస్ రెస్పాండెంట్లపై Creditor I.P. ధాఖలు చేసికొని యున్నారు. అయితే సదరు మొదటి రెస్పాండెంటు అయిన మద్దెల రవి కుమార్ నోటీసులు తీసుకొనని కారణము చేత Paper Publication ద్వారా తెలియచేయ వలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు Creditor I.P. ది.23-04-2025 వ తేదీకి వాయిదా అయివున్నది. కావున మీరు వాయిదా రోజు న ఉదయం 10.30 గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా కానీ, లేదా ప్లీడరు గారి ద్వారాకాని కోర్టుకు హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలుతెలుపుకోవలెను. అట్లు తెలియజేయని యెడల మిమ్ములను exparty చేసి పరోక్షముగా తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //

వాయిదా తేది :23-04-2025

ఇట్లు
పిటీషనరు తరపు అడ్వకేటు,
K. RAVI BABU,
ADVOCATE BAPATLA.
Cell No. 9885704649.

IN THE COURT OF THE 1st ADDL. DISTRICT & SESSIONS JUDGE, ONGOLE.
Crl. Appeal No.176 /2019

Between :-
Ravuri Narasimha Rao ... Appellant
And
Medarametla Venkateswarlu and another .... Respondents

To
R1) Medarametla Venkateswarlu,
S/o Veeraiah, aged about 36 years,
Serial No.401. House No.4-122(1),
Near Ramalayam Temple, Medarametla Village, Korisapadu Mandal,
Bapatla District.

Notice is hereby given under Sec.422 of the code of Criminal Procedure that the aforesaid Revision Petition made in this Court by Addl. Judicial Magistrate of First Class, Addanki, againt the finding dated 19th day of August, 2019 given by the I-Addl. Dist. & Sessions Judge, Ongole, will be heard at 10.30 A.M. on the 17th day of April, 2025.

(By order of the court)

Ongole,
Dt.07-04-2025.

N.S.SREENIVASULU,
Advocate,Ongole,
Cell : 9440517332.

డాక్యుమెంట్లు పోయినవి

నాగులుప్పలపాడు మండలం నాగులుప్పలపాడు గ్రామానికి చెందిన గోగినేని రాజేష్ తండ్రి హనుమంతరావు మరియు మారెళ్ళ తులశమ్మ భర్త వెంకట సుబ్బయ్య అను వారలం సెటిల్ మెంట్ కు సంబందించి అమ్మనబ్రోలు సబ్‌రిజస్ట్రారు కార్యాలయంలో 1644/2010 డాక్యుమెంట్ నెంబరు తో 13-08-2010వ తేదిన రిజష్ట్రేషన్ చేయించుకున్నాం అందుకు సంబందించిన డాక్యుమెంట్లు అమ్మనబ్రోలు నుండి నాగులుప్పలపాడు ద్విచక్ర వాహనంపై వస్తుండగా మార్గమధ్యంలో పోయినవి దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలపగలరు.

ఇట్లు
గోగినేని రాజేష్
S/o హనుమంతరావు
నాగులుప్పలపాడు
నాగులుప్పలపాడు మండలం
ఫోన్ నెంబరు 9010303888

వేలం ప్రకటన
మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP No : 4/2019 in OS No : 166/2014

Between:-
మేకల వెంకటేశ్వర్లు @ వెంకటేశ్వరరావు ...DHR
మరియు
జాష్టి శ్రీహరిరావు ...JDR

పై నెంబరు గల డిక్రీఅమలులో DHR డిక్రీ బాకీ రాబట్టుకొను నిమిత్తం JDR తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలపు ఇస్తిహారు షరతులకు లోబడి ది.21-04-2025 తేది ఉదయం గం. 10-30 ని.లు. లగాయతు పై కోర్టునందు బహిరంగ వేలం జరుపబడును. కావున సదరు వేలం పాటలో పాల్గొనదలిచిన వారు పైకోర్టులో పైన తెల్పిన సమయమునందు హాజరు కాగలరు.

షెడ్యూలు :-

బాపట్ల జిల్లా (Old ప్రకాశంజిల్లా)-ఇంకొల్లు SRO - ఇడుపులపాడు గ్రామ ఆస్తులు:-

అయిటం నెం.1 : ఇడుపులపాడు గ్రామ డి.నెం. 71/5 లో య.0-80 సెంట్లులో JDR తాలూకు 1/3 వంతు య.0-26.66 సెంట్లు భూమికి హద్దులు :-
తూర్పు: జాష్టి కృష్ణ మూర్తి, **దక్షిణం:** అంబటి బ్రహ్మానందం, **పడమర:** డొంక పోరంబోకు
ఉత్తరం: అంబటి బ్రహ్మానందం
DHR విలువ:- రూ.20000/-
అమీనా విలువ:- రూ. 70000/-
JDR విలువ - NIL

అయిటం నెం.2: ఇడుపులపాడు గ్రామ డి. నెం. 279/3A లో య.1-12 సెంట్లులో JDR తాలూకు 1/3వంతు య.0-37.33 సెంట్లు భూమికిహద్దులు :
తూర్పు: కామన శేషయ్య, **దక్షిణం:** మైనరు కాలువ
పడమర: జాష్టి కృష్ణయ్య ,**ఉత్తరం:** శానంపూడి మోహనరావు
DHR విలువ:- రూ.30000/-
అమీనా విలువ:- రూ.90000/-
JDR విలువ -NIL

అయిటంనెం.3: ఇడుపులపాడు గ్రామ డి.నెం.168/2B-ఇడుపులపాడు గ్రామ పంచాయితీ డోర్ నెం. 4-45, అసెస్ మెంట్ నెం. 376- 144 చదరపు గజముల స్థలము నందలి JDR తాలూకు 1/3 వంతు 48 చ.గ. స్థలమునకు హద్దులు:-
తూర్పు : చింతలపూడి బొల్లయ్య, **దక్షిణం:** బజారు
పడమర: పేర్ని సింగయ్య, **ఉత్తరం:** గోరంట్ల సుందర రామయ్య
DHR విలువ:- రూ.50000/-
అమీనా విలువ :- రూ.100.000/-
JDR విలువ:- NIL

వేలం తేది : 21-04-2025
తదుపరి విచారణ తేది:- 28-04-2025

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు- పర్చూరు.

ప్రకటన
మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, అద్దంకి
O.S. No: 191/2021

Between:
ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, బల్లికురువ బ్రాంచ్ బల్లికురవ (V & MD)Rep by బ్రాంచ్ మేనేజర్ .... వాది
And
1) గాలి శ్రీనివాసరావు (died) and
3 others . ... ప్రతివాదులు

To
1.గాలి రజని (3వ ప్రతివాది)
W/o లేటు శ్రీనివాసరావు
2.గాలి సాయి సుజిత్ (4 వ ప్రతివాది)
S/o లేటు శ్రీనివాసరావు 1& 2 R/o అంబడపూడి (V) బల్లికురవ (MD), అద్దంకి (DMC)

పై నంబరు దావాలో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు జారీ అగునట్లుగా ఉత్తర్వులు దయచేసినారు. నీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టులో తే 10-04-2025 దిన ఉదయం 10.30 గంటలకు మీరు గానీ, మీ తరుపు వకీలు గానీ హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీపరోక్షమందు తీర్మానించబడున ని తెలుసుకొనేది.

వాయిదా తేది : 10-04-2025

అద్దంకి
తేది: 06-04-2025

ఇట్లు
అడుసుమల్లి నాగార్జునరావు
వాది తరపు న్యాయవాది,అద్దంకి

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 88/2024

చలువాది నారాయణ స్వామి .. వాది
వర్సస్
ఐత కిషోర్ బాబు .. ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా
ఐత కిషోర్ బాబు తండ్రి వెంకట రత్నం,
వయస్సు 52 సం.లు, ఇ.నెం.9/301,
పాత కో ఆపరేటివ్ బ్యాంక్ దగ్గర,
బేస్తవారిపేట గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై O.S.No అనగా O.S.No.88/2024 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు ఉ.వాలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు O.S లో కోర్టు వారు 09-04-2025వ తేదీన వాయిదా వేసి యున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసు కొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు దావాను పరోక్షంగా విమర్శించి తీర్మానించె దరని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 07-04-2025

ఇట్లు
శ్రీ భూతపాటి ఐజక్,
పాపుతోటి లావణ్య,
వాది తరపు న్యాయవాదులు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ : 8639368889

IN THE COURT OF PRINCIPAL DISTRICT JUDGE AT ONGOLE
G.W.O.P.NO. 4 OF 2025
(IN THE MATTER OF GUARDIAN & WARDS ACT 1890 FOR MINOR WARD NUKATHOTI REVANTH SAI ADOPTED SON OF NUKATHOTI ROSE HELMA AGED 14 YEARS)

Between:
Nukathoti Suneetha ......Petitioner.
AND
Nil .... Respondent

PUBLIC NOTICE.

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషన్ తన అక్క గారి దత్త కుమారుడుడైన రేవంతసాయి కి గార్డియన్ గా డిక్లేర్ చేయమని మరియు పిటీషన్ A To D షెడ్యూలు ఆస్తికి సంరక్షణ నిమిత్తం మరియు E shedule death benefits వసూలు నిమిత్తం కోర్టువారి అనుమతి కోరుచు ధాఖలు చేసియున్నది. ఇందు నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరము ఉన్న యెడల 02-05-2025 తేదిన ఉదయం 10:30 నిమిషములకు పైకొర్టు వారు ఎదుట స్వయంగా గాని వకీలుద్వారా గాని హజరై మి ఆక్షేమాలు తెలుపవలెను. లేనిచో మీ పరోక్షము నందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

PETITION A SCHEDULE FILED ON BEHALF OF PETITIONER.
(the property covered under the read.gift deed dated 13.02.2001)

Old Prakasam District present Bapatla District, Chirala Sub-District, Chirala, Vetapalam Mandal, Kothapeta village, S.No. 192-3, an extent of 0.10 cents of vacant site out of Ac.0.76 1/4 cents out of Ac.1-52 cents, out of an extent of Ac. 3..05 cents within the following boundaries:-
East : property of Nukathoti Sunitha, **South :** Government donka
West : property of Nukathoti sarakumari, **North :** government donka;
Value is Rs.10,00,000/-

PETITION B SCHEDULE FILED ON BEHALF OF PETITIONER.
(The property covered under the regd.gift deed dated 14.12.2004)

Old Prakasam District, present Bapatla District, Chirala Sub-District, Chirala, Vetapalam Mandal, Kothapeta village, S.No. 192-3, an extent of 637.18 sq. yards of vacant site out of Ac.0.76 1/4 cents out of Ac.1-52 cents, out of an extent of Ac. 3..05 cents within the following boundaries:-
East : Badugu Venkateswarlu @ Anand Rao land, **South:** Government donka
West : Site gifted by Nukathoti Sunitha, **North :** Government donka
Value is Rs.20,00,000/-

PETITION C SCHEDULE FILED ON BEHALF OF PETITIONER.
(the property covered under the regd.sale deed dated 31.03.2017)

Old Prakasam District, present Bapatla District, Chirala Sub-District, Chirala, Vetapalam Mandal, Kothpeta Grama Panchayat, Kothapeta village, S.No.191-1A, Present Panchayat block No.1, near Door No 1-34, Area of V.R.S And Y.R.N College Area, an extent of Ac. 0.02 cents R 96.8 sq. yards R 80.9 sq meters of site, situated within the following boundaries:-
East : Anandamaya Asramam **South:** Koppolu Sarath babu's site
West : 6.00 feet width own Bazargalli **North :** Koppolu Anil Kumar's property
Value is Rs.20,00,000/-

PETITION D SCHEDULE FILED ON BEHALF OF PETITIONER

Bapatla - District, old Prakasam - District, Chirala Sub-District, Vetapalem Mandal, Kothapet Gram Panchayat, Kothapet village, S.No. 194/1A, Present block No. 1, oid block No. 5, old door No. 5-4, new door No. 1-34/6 with assessment No. 102, an extent of 245 sq. yards R 203 sq. meters of site and a RCC roofed 1100 sq. feet of RCC roofed residential building with 40 sq. feet of RCC latrine bathroom therein situated within the following boundaries:
East: This property own compound wall beside Somaraju etc., property at present Nakkala Srinivasa Rao etc., property - 55.00 feet;
South: This property own compound wall beside Kundeti Bhushaiah's site at present Anandamayi Ashramam property to someextent from there Kundeti Bhushaiah's property to some extent 40.00 feet -
West: 6.00 feet width joint passage 55.00 feet.
North: This property own compound wall beside Yadavalli Venkata -Krishna etc., property 40.00 feet (Undivided half share)
Value of Rs. 25,00,000-00

PETITION E SCHEDULE FILED ON BEHALF OF PETITIONER. (Amounts to be received and collected under various Heads)

1. Gratuity. 2.GPF. (18889) 3. Encashment of earned leave. 4.APGLI (L.2106544) 5.Pension., 6.other benefits and Job.

బండారుపల్లి హేమంతుమార్, B.Com.,B.L.
అడ్వకేట్ & నోటరీ (కేంద్ర ప్రభుత్వం)
చర్చ్ కాంపౌండ్, పేరాల,చీరాల - 523157,
Cell: 9440242350

గంజాయి తరలిస్తున్న నలుగురు అరెస్ట్

- నాలుగున్నర కిలోల సరుకు,
నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సిఐ హాజరత్తయ్య

వివరాలు వెల్లడిస్తున్న సిఐ హాజరత్తయ్య

ప్రజాశక్తి-శింగరాయకొండ

గంజాయి అక్రమంగా తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నాగులున్నర కిలోల సరుకును స్వాధీనం చేసుకున్నట్లు శింగరాయకొండ సిఐ సిహెచ్ హాజరత్తయ్య టంగుటూరు ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. శింగరాయకొండ సర్కిల్ కార్యాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశలో సిఐ వివరాలు వెల్లడించారు. సిఐ కథనం ప్రకారం... టంగుటూరు మండల పరిధిలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు గంజాయికి బానిసలు అయ్యారు. గంజాయి కోసం ఒడిస్సా రాష్ట్రానికి చెందిన మరో ఇద్దరితో స్నేహం చేశారు. వారి ద్వారా గంజాయి తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఎస్‌పి ఎఆర్. దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్‌పి రాయపాటి శ్రీనివాసరావు సూచనలతో టంగుటూరు లోల్ గేట్ వద్ద గుంటూరు పట్టణానికి చెందిన గాజుల రాజు, చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి కి చెందిన పల్లం కిరణ్, ఒడిశా రాష్ట్రానికి చెందిన బీమా ఖోరా, ఖాషు ఖీలను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి నాలుగున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గాజుల రాజు ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతూ గంజాయికి బానిసయ్యాడు. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వారి ద్వారా గంజాయి తెప్పించి చిన్నచిన్న ప్యాకెట్లు చేసి ఒంగోలు చుట్టుపక్కల ప్రాంతాల్లో అమ్ముతున్నాడు. కాళహస్తికి చెందిన కిరణ్ రాజను కలిసి తనకు తక్కువ ధరకు గంజాయి కావాలని చెప్పాడు. దీంతో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వారిని గంజాయి తీసుకొని టంగుటూరు టోల్ గేటు వద్దకు రావాలని తెలిపారు. ఒడిస్సాకు చెందిన వారు గంజాయి తీసుకొని టోల్ గేట్ వద్దకు వచ్చారు. గంజాయి మార్పుడి చేస్తుండగా పోలీసులు చాకచక్యంగా నలుగురికి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి నాగులున్న కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్న వ్యక్తులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన శింగరాయకొండ సిఐ హాజరతయ్య, టంగుటూరు నాగమల్లేశ్వరరావు, పోలీసు సిబ్బంది వెంకట్రావు, కృష్ణారావు, శ్రీను సుబ్బారెడ్డి మహేష్, నాగార్జున, జయరాం రమేష్‌ను ఎస్‌పి దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ఎస్ఐ.నాగేమల్లేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

‘పది’ తర్వాత ‘ప్రైవేటు’కే.!

(మొదటిపేజీ తరువాయి)

ఈ అంశంపై దృష్టి సారించడం లేదు. ఇటీవలే సిఎం చంద్రబాబు మార్కాపురం వచ్చారు. ప్రభుత్వ చదువులు అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఓ బాలిక చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లింది. ఇంటర్, డిగ్రీతో పాటు పిజి కళాశాల అవసరమని కోరింది. దాన్ని చంద్రబాబు సీరియస్‌గా తీసుకున్నట్లు లేదు. మార్కాపురం జిల్లా అవుతుంది కదా... అప్పుడు అన్ని కళాశాలలు వస్తాయిలే.!అని వదిలేశారు. మార్కాపురంలో కనీసం ఇంటర్, డిగ్రీ కళాశాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లేందుకు అవకాశం ఏర్పడుతుంది. ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్‌తో పాటు డిగ్రీ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

బెట్టింగ్ యాప్‌లకు యువకుడు బలి

(మొదటిపేజీ తరువాయి)

అలవాటు పడి.. మరోమారు అప్పుల పాలయ్యాడు. మరో రూ.లక్ష కావాలని తల్లిదండ్రులను అడిగాడు. ఈ విషయంపై కుటుంబసభ్యులతో సోమవారం మధ్యాహ్నం వాగ్వివాదం చోటుచేసుకుంది. క్షణికావేశానికి లోనైన ఫణీంద్ర మంగళవారం నాడు తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న మార్కాపురం రెండో పట్టణ ఎస్సై ఎం.రాజుమోహనరావు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. పోలీసులు మాత్రం యువకుడు కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఉండవచ్చని చెబుతున్నారు.

అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-రేపల్లె : రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ రామలక్ష్మి ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై మొత్తం ఏడు అర్జీలు వచ్చినట్లు ఆర్‌డిఒ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ఫిర్యాదు దారుల పట్ల అధికారులు సానుకూలంగా స్పందించాలన్నారు. అర్జీలను పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దారుణం

జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు

ప్రజాశక్తి - చీరాల

మీడియాతో మాట్లాడుతున్న జెవివి నాయకులు

రాష్ట్రంలో కొత్తగా రాబోతున్న 10 మెడికల్ కళాశాలలను పిపిపి పద్ధతిన ప్రైవేటీకరణ చేయడం దారుణమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా స్థానిక యుటిఎఫ్ భవనంలో జెవివి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. పేద ప్రజలు ఎక్కువగా ఉన్న దేశంలో వైద్యం పూర్తి స్థాయిలో అందుబాటులో లేక జబ్బున పడితే వైద్య ఖర్చులు భరించలేక పేదవాడు మరింత పేదరికంలో నెట్టబడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పిపిపి విధానంలో ఏర్పాటు చేస్తామని చెప్పడం దారుణమన్నారు. పిపిపి విధానం అమలు చేస్తే నిమ్న వర్గాల వారి రిజర్వేషన్లలో సగం సీట్లకు కోతపడుతుందన్నారు. ఈ సీట్లను ప్రైవేటు వారికి అమ్ముకుంటారని తెలిపారు. దీంతో నిమ్న వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులు డాక్టర్లు అయ్యే అవకాశం తగ్గిపోతుందన్నారు. వైద్య రంగంలో సేవా దక్పథం తగ్గిపోయి వ్యాపార దక్పథం పెరుగుతుందన్నారు. వైద్యం ఖర్చులు పెరిగిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా నాయకుడు పిచ్చియ్య, యుటిఎఫ్ కారంచేడు మండల ప్రధాన కార్యదర్శి అంకి రెడ్డి శ్రీనివాసరావు, చీరాల నాయకుడు హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యసేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - రేపల్లె

మాట్లాడుతున్న డాక్టర్ శ్వేత

గర్భిణుల ప్రసవాల కోసం ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెళ్లకుండా సామాజిక ఆరోగ్య కేంద్రంలో లభించే సేవలను వినియోగించుకోవాలని స్త్రీల మరియు ప్రసూతి వ్యాధి నిపుణులు డాక్టర్ శ్వేత కోరారు. రేపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పుల వల్లే కలిగే ప్రయోజనాలు, ఆపరేషన్ కాన్పు వల్ల జరిగే అనర్థాలు గురించి సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ 23-24 సంవత్సరంలో రేపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో 400 కాన్పులు చేసినట్లు తెలిపారు. అందులో 50 శాతానికి మించి ఆపరేషన్ కాన్పులు జరిగాయన్నారు. గర్భిణులు వ్యాయామం, ఇంటిలోని పనులు చేయడం వల్ల సాధారణ కాన్పుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఆపరేషన్ల ద్వారా కాన్పు చేయించుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ప్రధానంగా తలనొప్పి, నడుము నొప్పి, బలహీనత లాంటి సమస్యలు కూడా రావచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సుధాకర్, డాక్టర్ పథ్వీ గణేష్, డాక్టర్ జీవన్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

మనస్తాపంతో..
ఉరేసుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రజాశక్తి-వేటపాలెం

రమేష్‌బాబు (ఫైల్)

మనస్తాపంతో ఉరి వేసుకొని ఓ కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన వేటపాలెం మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని ప్రసాద్ పేటలో సోమవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం... దేశాయపేట పంచాయతీపరిధిలోని ప్రసాద్ పేటకు చెందిన బిల్లా రమేష్ బాబు(37) తన స్వగహంలో ఉరి వేసుకొని మృతి చెందాడు. స్థానికుల అందించిన సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. రమేష్‌బాబు 2009లో పోలీస్ కానిస్టేబుల్ గా విధుల్లో చేరాడు 12 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు.ఇద్దరు ఆడపిల్లలు పుట్టారు. ఆరేళ్ల క్రితం భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది అప్పటినుండి ఎవరికి వారు వేరుగానే ఉంటూ ఉన్నారు విడాకుల కోసం కోర్టులో కేసు కూడా నడుస్తూనే ఉంది. మతుడు రమేష్‌బాబుకు తల్లి చిన్నతనంలోనే చనిపోయింది. తండ్రి, అమ్మమ్మ వయోవద్దులు మంచంలో ఉన్నారు. రమేష్ బాబు వారి అలనా పాలనా చూస్తున్నాడు. ప్రస్తుతం వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఉన్నాడు, చీరాల, ఇంకొల్లు పర్చూరు, కందుకూరు పోలీస్ స్టేషన్లలో గతంలో విధులు నిర్వహించాడు. చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో వేటపాలెం ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు మృతదేహానికి పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. రమేష్ బాబు మృతదేహాన్ని వెదుళ్ళపల్లి ఎస్ఐ భాగ్యరాజ్ సందర్శించి నివాళులర్పించారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి- కారంచేడు

కారంచేడు గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు ఆదివారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.27 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వి. వెంకట్రావు తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి - వేమూరు

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతంగా జీవించవచ్చుని అమృతలూరు ఎసిడిపిఒ విజయరాణి తెలిపారు.చుండూరు మండలం ఎబి పాలెంలో అమర్తలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మోదుకురు సెక్టార్ ఆధ్వర్యంలో మహిళలకు చేతులు పరిశుభ్రతపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విజయరాణి మాట్లాడుతూ చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యంగా జీవించవచ్చునని తెలిపారు. మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరాజు కుమారి, చిన్నారుల తల్లులు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

యద్దనపూడితో గ్రీవెన్స్‌డే

ప్రజాశక్తి -యద్దనపూడి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు భూమికి సంబంధించి హద్దులు సరిచేయాలని కోరుతూ ఓ వ్యక్తి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు రవికుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలపై గ్రీవెన్స్‌లో అర్జీలు ఇచ్చి పరిష్కారం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కృష్ణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుజాత, ఎఒ మేరిమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


శ్రీనివాసరావును అభినందిస్తున్న న్యాయవాదులు

ఏపిపిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) గా సీనియర్ న్యాయవాది గవిని శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 1993 న్యాయవాద వృతిని చేపట్టిన శ్రీనివాసరావు 2000లో బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. బాపట్ల జిల్లా ఏర్పడ్డాక మొదటి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గవిని శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా గవిని శ్రీనివాసరావు మాట్లాడుతూ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ప్రభుత్వం తరపున న్యాయపరమైన అంశాలలో ఎలాంటి రాజీ లేకుండా పనిచేస్తానన్నారు. ఏపీపీగా తన నియమకానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంచర్ల అవినాష్, మాజీ అధ్యక్షుడు విన్నకోట సత్య ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు నందనవనం ప్రసాద్, ఆర్.వెంకటేశ్వర్లు, పులిపాక రఘురామ్, నల్లమోతు సుబ్బారావు, జమ్రుద్ బాషా, కళ్లం హరినాథ రెడ్డి, అంబటి మురళీ కృష్ణ, చల్లా రాజు, ఇమ్మడిశెట్టి కోటేశ్వరరావు, ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్ చాపల సుబ్రహ్మణ్యం, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శీలం శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

ఆంజనేయులును సన్మానిస్తున్న సేవా సంఘం సభ్యులు.

ఆంజనేయులుకు సన్మానం

ప్రజాశక్తి- చెరుకుపల్లి

బ్రాహ్మణ సమాఖ్య సేవా సంఘ రాష్ట్ర కార్యదర్శిగా చెరుకుపల్లి గ్రామానికి చెందిన రావూరి ఆంజనేయులు ఎంపికయ్యారు. అందులో భాగంగా మండల బ్రాహ్మణ సమాఖ్య, అర్చక సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ బ్రాహ్మణ సేవా సంఘం అభివృద్ధికి, ప్రజలకు తోడ్పాటునందించే రావూరి ఆంజనేయులు బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఆంజనేయులు మండల బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడిగా, గోవాడ బాల కోటేశ్వర స్వామి దేవస్థానం బ్రాహ్మణ అన్నదాన సత్రం అధ్యక్షుడిగా, డాక్యుమెంట్ రైటర్‌గా , కరణంగా, విశ్రాంత వీఆర్ఓగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో అందరికీ సుపరిచితులు అని తెలిపారు. బ్రాహ్మణ సమాఖ్య సేవా సంఘ రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ బ్రాహ్మణ సమ్మాఖ్య సేవా సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొచ్చి తెస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆంజనేయులును మండల బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు, అర్చక సేవ సమితి సభ్యులు, పుర ప్రముఖులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి కోశాధికారి పులిపాక ప్రసాద్, బాపట్ల జిల్లా అర్చక సేవ సమితి అధ్యక్షుడు శరత్ చంద్ర, ప్రముఖ న్యాయవాది పిఎస్‌బి. శర్మ, నూతలపాటి భాను ప్రసాద్, పొన్నపల్లి సత్యనారాయణ, చావలి శ్రీధర్ శర్మ ,మల్లెల కష్ణమూర్తి, నూతలపాటి భాను, రంగనాథచార్యులు, అచ్యుతుని మణి, అన్నదానామ్ సత్యనారాయణ ,పివిఎస్. ఆంజనేయ శర్మ, బొమ్మిడి శ్రీనివాసరావు, కర్రి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యర్రం చిన్న పోలిరెడ్డి

ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-మేదరమెట్ల

15 ఏళ్ల క్రితం ప్రారంభమైన యర్రం చిన్నపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం ఇంకా అసంపూర్ణంగానే ఉందని, నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎం. ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్న ప్రాజెక్టు పని ప్రారంభించలేదని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ విషయమై తాము రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి అయిన గొట్టిపాటి రవికుమార్‌ను కలిసినప్పుడు ప్రాజెక్టు పనులు పూర్తి చేసే ఆలోచనలో తాము ఉన్నట్లు తెలిపారన్నారు. అయితే బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు కేవలం రూ. 8 కోట్ల రూపాయల

మాట్లాడుతున్న ఆంజనేయులు

మాత్రమే కేటాయించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు పెంచి వెంటనే పనులు ప్రారంభించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలోని తమవరం-2 ప్రాజెక్టు మూలన పడినట్లు తెలిపారు. దాని మరమ్మత్తుల కోసం తగిన బడ్జెట్‌ను కేటాయించి వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా సుమారు 30 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తాయని తెలిపారు. పంటలు సస్యశ్యామలంగా పండుతాయని తెలిపారు. పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పరిధిలో సుమారు 300 కుటుంబాలు నిర్వాసితులుగా ఉన్నట్లు తెలిపారు. వారిలో ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు వెనుకబడిన వర్గాల ఉన్నట్లు తెలిపారు. వారికి యుద్ధ ప్రాతిపదికన వారికి నష్టపరిహారం, స్థలాల కేటాయింపు, ఆర్అర్ ప్యాకేజీ ఇవ్వాలన్నారు. ఈ పథకం కింద భూములను కోల్పోయిన దళిత రైతులకు నష్టపరిహారం 15 సంవత్సరాలుగా చెల్లించలేదని తెలిపారు. వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ఆయన కోరారు.

యానాదుల కులవృత్తిని అడ్డుకుంటున్న

మత్స్యశాఖ అధికారులపై చర్యలు తీసుకోండి

కలెక్టర్‌కు యానాది హక్కుల పరిరక్షణ సమితి వినతి

ప్రజాశక్తి-వేటపాలెం

యానాదుల కులవత్తిని అడ్డుకుంటున్న మత్స్యశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని యానాది హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు పొట్లూరు లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని రామన్నపేట ఇందిరా కాలనీ, సమైక్య నగర్, పాలేటి నగర్ ఎస్‌టి కాలనీ తదితర ప్రాంతాల్లో యానాదులు పెద్ద ఎత్తున నివాసముంటున్నట్లు తెలిపారు. వారికి ఎలాంటి స్థిర, చరాస్తులు లేవన్నారు. వారు తమ తాత ముత్తాలనుంచి కొత్త కాలువ, పులకాలువ ప్రాంతాలలో చేపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది స్వార్థపరులు దళారుల అవతారం ఎత్తి మత్స్య శాఖ అధికారులతో లాలూచీపడి అక్రమ వసూళ్లు చేపడుతున్నట్లు ఆయన ఆరోపించారు. దళారులతో లాలూచీ పడిన మత్స్య శాఖ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల్లో యానాదులు తమ

మాట్లాడుతున్న పొట్లూరి లక్ష్మయ్య

కులవృత్తిని సాగించుకొనేలా చూడాలని కోరారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేక పోవడం వల్ల అనేక మంది యానాదులు ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలకు నోచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులందరికీ రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు చేవూరి శంకర్, కొమరగిరి శ్రీను, పుట్టా వెంకటేశ్వర్లు, కొమరగిరి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు విద్యార్థులు కృషి చేయాలి

ప్రజాశక్తి-వేటపాలెం

విద్యార్థులు తమ లక్ష్యసాధనకు కృషి చేయాలని సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు తెలిపారు. బిటెక్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సోమవారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. జగదీశ్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు తమ శక్తి యుక్తులను ధారపోసి, లక్ష్య సాధనకు కోసం కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఆధునిక టెక్నాలజీలపై దష్టిని సారించి ఉన్నత స్థాయిలో స్థిరపడటానికి దేశ విదేశాలలో అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఎఐఎంఎల్ విభాగాధిపతి సిహెచ్. హరికిషన్ మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక టెక్నాలజీను తక్కువ ఖర్చులో సామాన్య ప్రజలకు అందుబాటులో తెచ్చి సమాజాన్ని అభివృద్ధి పథకంలో నడిపించాలని

విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న అధ్యాపకులు

ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు బహుమతులు అందజేశారు ఎఐఎంఎల్ మూడవ సంవత్సరం విద్యార్థులు ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ సందేశాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమములో సిఎస్. రావు, డైరక్టర్ అక్రిడిటేషన్స్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ రమణమూర్తి , వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

ఆధునిక యుగంలో

వ్యవసాయానికి ప్రాధాన్యత అవసరం

- రైతులు, రైతు కూలీలు సమిష్టిగా పనిచేయాలి..
- ఏకేయూ సెమినార్‌లో వక్తలు

సెమినార్‌లో మాట్లాడుతున్న ఏకేయూ రిజిస్ట్రార్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆధునిక టెక్నాలజీ పెరుగుతున్న దశలో వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని అఖిల భారత సామాజిక సమరత వేదిక కన్వీనర్ శ్యాంప్రసాద్ అన్నారు. సోమవారం నాడు ఆంధ్రకేసరి యూనివర్సిటీలో 'వ్యవసాయం అభివద్ధి కోసం రైతులు-రైతు కూలీల సమైక్యత ఆవశ్యకత' అంశంపై సెమినార్ నిర్వహించారు. బి.వి.ఎస్.పి.ఎం. డిగ్రీ కళాశాల అధినేత బి.సూర్య నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్యాంప్రసాద్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం పట్ల రైతుల్లో చైతన్యం తీసుకొనిరావాలని, అదే సమయంలో పశుపోషణ ప్రాధాన్యత గుర్తించాలని పేర్కొన్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని చేపట్టడం ద్వారా గణనీయమైన వ్యవసాయ ఉత్పత్తులను పొందడంతో పాటుగా ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని సూచించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతుకు గిట్టుబాటు ధర లేని కారణంగా, చీడపీడల కారణంగా, దిగుబడులు తగ్గడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సేంద్రీయ విధానంలో సాగు చేపట్టడం సరైన మార్గమన్నారు. ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫౌండేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు గరికముక్కు సుబ్బయ్య మాట్లాడుతూ మారిన కాలానికి అనుగుణంగా వ్యక్తుల ఆలోచనలు, అభిప్రాయాలలో సైతం మార్పులు రావాలని, రైతులు రైతుకూలీలతో స్నేహపూర్వకంగా కలిసిమెలిసి మెలగడం వల్ల గణనీయమైన దిగుబడి సాధించవచ్చన్నారు. భూస్వామ్య వ్యవస్థ తరిగి పోవడం, పెద్ద రైతులు వ్యవసాయం పట్ల సానుకూలంగా లేకపోవడం చిన్న,సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కనిగిరి ప్రాంతంలో వ్యవసాయానికి ఆమోదయోగ్యమైన భూములు ఉన్నప్పటికీ సాగునీటి కొరత కారణంగా రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ ఎక్కువ భాగం మెట్ట పైర్లను మాత్రమే సాగు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు వక్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ నిడమానూరు కళ్యాణ చక్రవర్తి, యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతందేవ్‌కుమార్‌తో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్స్ పోస్టుల సంఖ్య పెంచాలి

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

జేసికి అర్జీ ఇస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ (పిఈ) పోస్టుల సంఖ్యను పెంచాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. సోమవారం నాడు ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. సంఘ నగర కార్యదర్శి దానియేలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కేఎఫ్.బాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ పోస్టుల వివరాలు పరిశీలించగా 167 వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు కేవలం 72 ఖాళీలు ఉన్నట్లు ప్రభుత్వానికి వివరాలు పంపినట్లు పేర్కొన్నారు. ఈ కారణంగా నిరుద్యోగులు నష్టపోతారని చెప్పారు. కూటమి ప్రభుత్వం జిల్లాలో ఉన్న ఎగనెస్ట్ పోస్టులు కూడా భర్తీ చేస్తామని ప్రకటించినట్లు గుర్తు చేశారు. జిల్లాలో అటువంటి ఎగనెస్ట్ పోస్టులు 42 ఉన్నాయని వాటితో పాటు గతంలో మిగిలిపోయిన 95 పోస్టులు, గతంలో ప్రభుత్వం ఆమోదించిన 72 మొత్తం కలిపి 209 పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణకు వినతిపత్రం అందించారు. సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి దానియేలు, నిరుద్యోగులు రోసిబాబు, దానియేలు, శ్రీనాథ్, రసూల్, మరియబాబు, వేణు, కుమార్, రాము, సతీష్ పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న సంస్థ నిర్వాహకులు

ఘనంగా 'బ్రిలియంట్' వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక అంజయ్య రోడ్డులో గల బ్రిలియంట్ కంప్యూటర్స్ సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం 30వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ న్యామతుల్లా బాషా, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తహురలు భారీ కేక్ కట్ చేసి సిబ్బంది, విద్యార్థులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో డాక్టర్ న్యాయతుల్లా బాషా మాట్లాడుతూ సాంకేతిక విద్యతో అత్యంత ఉపయోగకరమైన కోర్సులను ప్రకాశం జిల్లాకు అందించడంలో సంస్థ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ సందర్భంగా వంద మంది పేద విద్యార్థులకు జాబ్ ఓరియంటెడ్ కోర్సులు పూర్తిగా ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 10వ తేదీలోపు సంస్థ ప్రధాన కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ అఖిల్, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బౌద్ధ భిక్షువులకు ఘన సన్మానం

బౌద్ధ భిక్షువులను సన్మానిస్తున్న శరణాలయం నిర్వాహకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక అన్నవరప్పాడులోని శివం శరణాలయంలో బౌద్ధ భిక్షువుల పర్యటన సందర్భంగా సోమవారం వారిని శరణాలయం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. జపాన్‌కు చెందిన యుషీ షావోలిన్, శ్రీలంకకు చెందిన భౌద్ధ హీన్‌లు శరణాలయానికి విచ్చేశారు. వారికి శివం ఫౌండేషన్ అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహా రుద్రాభిషేకం, విశ్వ శాంతి కళ్యాణం నిర్వహించారు. బౌద్ధ భిక్షువులు వాటిలో పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం వారు గోవును శరణాలయానికి దానం ఇచ్చారు. నాలుగు నిరుపేద కుటుంబాల వారికి వైద్యం, జీవనోపాధి కోసం 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మానవత సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు రాజేశ్వరి, నాగరాజు, సురేష్, తిరుమల, సులోచన, ప్రసన్నకుమారి, రాజ్యలక్ష్మి, కావ్య, వెంకటరత్నం, సుబ్బులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా ఇస్లాంపేట, గుంటూరు రోడ్, కబేలాబజార్, పోస్టాఫీస్ రోడ్ తదితర ప్రాంతాలలో మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డిఈఈ కెవి.పాండురంగారావు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి.. సహకరించాలని కోరారు.

అర్జీదారులు సంతృప్తి చెందేలా

సమస్యలు పరిష్కరించాలి

కలెక్టర్ వెంకటమురళి

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు సంతప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతప్తి చెందే విధంగా పరిష్కారం చూపాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఆర్జీల పరిష్కారాన్ని అర్జీదారుల ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకొని ప్రభుత్వానికి పంపాలని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు అర్జీలను పరిష్కరించిన తరువాత సంబంధిత పంచాయతీ కార్యదర్శులు గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి ఆడియో తీసుకొని వారితో సెల్ఫీ దిగి ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని చెప్పారు. జిల్లాలో జరిగిన డి.ఆర్.సి సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యల రిపోర్టులను తయారు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్.భీమయ్య, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ అనంతరాజు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, గహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సదరం స్లాట్ల సంఖ్య పెంచాలి

డివైఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వికలాంగుల సర్టిఫికెట్ల కోసం లబ్ధిదారుల ప్రయోజనార్థం సదరం స్లాట్ల సంఖ్యని పెంచాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.బాబు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు డివైఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తమీమ్‌అన్సారియాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ గతంలో సర్టిఫికెట్ పొందిన వారు, సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పేరుతో రెగ్యులర్‌గా నిర్వహిస్తున్న సదరం క్యాంప్ గత 6 నెలల క్రితం ఆగిపోయిన కారణంగా కొత్తగా అప్లై చేసుకునే వారు ఇక్కట్లు పడుతున్నారని పేర్కొన్నారు. స్లాట్ బుక్ చేసుకునేందుకు గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం సదరం స్లాట్ సంఖ్య 15 మందికి మాత్రమే అందుబాటులో ఉందని, జిల్లాలో గిద్దలూరు, ఒంగోలు రిమ్స్ రెండు సెంటర్స్ మాత్రమే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి దానియేలు, శివ,రాజు, రోసిబాబు, రాము పాల్గొన్నారు.

11న మహిళా డిగ్రీ కాలేజీలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 11న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, కాలేజీ జవహర్ నాలెడ్జ్ సెంటర్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జాబ్ మేళాలో ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. డిగ్రీ కనీస అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు మంచి అవకాశాలు కల్పిస్తున్నట్లు వివరించారు.

● పన్నులు కట్టేందుకు క్యూ కట్టారు..!

2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను ముందస్తుగా ఏప్రిల్‌లో ఏకమొత్తంలో చెల్లించిన వారికి 5 శాతం రాయితీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ రాయితీని సద్వినియోగం చేసుకొనేందుకు గానూ ఇంటి యజమానులు ఆస్తి పన్ను చెల్లించేందుకు ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయంలో క్యూ కట్టారు. గత ఏడాది ఏప్రిల్ ఒక్క నెలలో 5 శాతం రాయితీ ఉన్నప్పుడు రూ.10.42 కోట్లు వసూలయ్యాయని, ఈ ఏప్రిల్‌లో రూ.20 కోట్లు వసూలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి.. డిమాండ్ నోటీసులు ఇచ్చి.. పన్నుపై 5 శాతం రాయితీపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

- ప్రజాశక్తి, ఒంగోలు సబర్బన్

చదువుతో ఉన్నత శిఖరాలు అధిరోహించొచ్చు

ప్రజాశక్తి-కొండపి

ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే చదువుతోనే సాధ్యమని మాజీ ఎఎంసి చైర్మన్ జి రామయ్యచౌదరి విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్, విద్యార్థి మిత్ర కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామయ్యచౌదరి మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో ప్రణాళికలు ప్రవేశపెట్టారని అన్నారు. గత ప్రభుత్వంలో ఇంటర్ విద్యార్థులకు టెస్టు పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగ్‌లు, మధ్యాహ్న బోజన పథకం వంటి ఏమి ప్రవేశపెట్టకుండా విద్యార్థుల భవిష్యత్తును నిర్వీర్యం చేశారని ఆరోపించారు. టిడిపి కూటమి ప్రభుత్వం అదికారంలోకి రాగానే విద్యార్థులకు ముందస్తుగానే టెస్టు పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగ్‌లు అందిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం బోజనం పథకం ప్రవేశపెట్టడంతో పాటు ఇంటర్ విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం హాస్టల్ వసతి తీసుకొచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగుల ఉపాది, ఉద్యోగాల కోసం కంపెనీల తీసుకురావడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరం మొదలు కాక ముందే విద్యార్థుల కోసం ముందుగానే టెస్టు పుస్తకాలు, నోటు పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కాళాశాలలో 210 మంది విద్యార్థులకు 17124 పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో నరసారెడ్డి, మాదవి మెడికల్ షాపు యజమాని ఆరికట్ల వెంకటరావు, కళాశాల అద్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తకాలను అందచేస్తున్న మాజీ ఎఎంసి చైర్మన్ జి రామయ్యచౌదరి

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల

ఆర్లయ్య కుటుంబానికి 'ఉడుముల' పరామర్శ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని సిద్దవరం గ్రామానికి చెందిన చప్పిడి ఆర్లయ్య కుమారుడు చప్పిడి రమేష్ ఇటీవల చిలకలూరి పేట వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి సోమవారం సిద్ధవరం వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని అధైర్య పడవద్దు అని ఓదార్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ, రేగడపల్లి సింగిడి విండో అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ ఇమ్మానియేల్, మాజీ ఎంపిటీసీ బాలఅంకయ్య, వైసిపి సచివాలయ కన్వీనర్ ఎస్ వెంకట్‌రెడ్డి, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ శీను, నాగిరెడ్డి బాలవెంకటరెడ్డి, కంభంపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షులు వెంకటేశ్వర్లు

సాధికార సారథుల నియామకం చేపట్టాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం

గ్రామాల్లో సాధికార సారథుల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని టిడిపి మండల అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి గ్రామ అధ్యక్షులు, క్లస్టర్, బూత్ ఇన్‌చార్జీలు, పార్టీ కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సాధికార సారథుల నియామకానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. తమ గ్రామాల్లో 60ఓట్లకి కుటుంబ సాధికార సారథుల ద్వారా పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. టిడిపి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కుటుంబ సాధికార సారథుల నియామకం ఎంతో సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో నాగిశెట్టి చినమాల కొండయ్య, సిఎస్ పురం ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, యూనిట్ ఇన్‌చార్జిలు బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకట కొండయ్య, దర్శికుంట్ల ఆదినారాయణ, సయ్యద్ దౌలత్, బండారు వెంకటరామయ్య, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీను, అట్లూరి రామకృష్ణంరాజు, ఇండ్ల లక్ష్మణ్, ముద్దులూరి వెంకటరాజు, ధనంకుల నాగరాజు, షేక్ నాయబ్‌రసూల్, కువారపు ఏసురత్నం పాల్గొన్నారు.

ట్రాన్స్‌కోలో విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో సెక్షన్ పరిధిలోని సోమవారం విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 35మంది పాల్గొనగా 68 కేసులు నమోదు చేశారు. అక్రమంగా విద్యుత్ వినియోగిస్తే శిక్షార్హులౌతారని హెచ్చరించారు. తక్కువ లోడు అనుమతితో ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్నా అపరాధ రుసుం విధిస్తారని తెలిపారు. లోడు పెంచుకోవాలని చెప్పారు. విద్యుత్ దొంగతనంగా వాడటం, టాపింగు, మాల్ ప్రాక్టీస్ కేసులు, అదనపు నమోదు చేసినట్లు విద్యుత్ శాఖ ఎడిఈ యుగంధర్, ఎఈ సాంబశివరావు తెలిపారు.

రోడ్డు పక్కన చెత్తతో దుర్వాసన

ప్రజాశక్తి-టంగుటూరు

ఆర్అండ్‌బి రోడ్డు మార్జిన్లు చెత్త కేంద్రాలుగా మారుతున్నాయి. జరుగుమల్లి మండలంలోని వావిలేటి పాడు, చతుకుపాడు, చింతలపాలెం, కామేపల్లి వరకు ఆయా గ్రామాల వెంబడి ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు మార్జిన్లు చెత్త కేద్రాలుగా మారుతున్నాయి. పంచాయితీ కార్మికులు గ్రామాల్లోని చెత్త తీసుకువచ్చి ఆర్అండ్ రోడ్లపక్కన పోసి చేతులు దులుపు కుంటున్నారు. పంచాయితీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సచివాలయ కార్యద్శులు చోద్యం చూస్తూ పోతున్నారే తప్ప పట్టించు కోవడం లేదని ప్రయాణీకులు, ద్విచక్రవాహన దారులు వాపోతున్నారు. ప్రతి నిత్యం పలు శాఖల అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సచివాయ సిబ్బంది, ఉపాద్యాయులు ప్రయాణం చేస్తూంటారు. చెత్త వాసనకు ఇబ్బందులు పడుతున్నామని పోతున్నారు. పట్టించుకొనే వారు కరువయ్యారని ఆందోళన చెందుతున్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాల్లో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా సైతం పాల్గొని పారిశుద్య కార్యక్రమాలు చేపట్టారు. ఆస్ఫూర్తితో పని చేయాల్సిన మండల స్థాయి అధికారుల పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉంది. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ భాద్యత పట్టించు కోవడం లేదని ప్రయాణీకులు వాపోతున్నారు. జిల్లా పంచాయితీ అధికారి ఈ వైపునకు వచ్చిన దాఖలా లేదు. ఇక నైనా అధికారులు పట్టించుకొని పలు గ్రామాల్లో రోడ్ల మార్జిన్‌ల వద్ద చెత్త డంపులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వావిలేటిపాడు రోడ్డు మార్జిన్ వద్ద చెత్త వేస్తున్న దృశ్యం

టంగుటూరులో వేలం నిర్వహిస్తున్న శ్రీనివాసరావు

184 బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పొగాకు బోర్డు వేలం కేంద్రంలో సోమవారం నిర్వహించిన వేలంలో 75 బేళ్లు తిరస్కరించినట్లు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. గ్రేడింగ్‌లో మెళుకవలు పాటించి నాణ్యమైన బేళ్ళు తీసకురావాలని రైతులకు సూచించారు. ఎం నిడమాలూరు గ్రామానికి చెందిన రైతులు 440బేళ్ళను అమ్మకానికి తీసుకు వచ్చారు. అందులో 365 బేళ్లను వ్యాపారులు కొనుగోలు చేశారు. వ్యాపారులు వివిధ కారణాలతో 75 బేళ్ళను తిరస్కరించారు. పొగాకు కేజీ అత్యధిక ధర రూ.281, అత్యల్పధర కెజీ రూ.240, సరాసరి కెజీ ధర రూ.268.83 పైసలు పలికింది.

వేలం నిర్వహిస్తున్న నిర్వహణాధికారి జి సునీల్ కుమార్

కొండపి : స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సోమవారం నిర్వహించిన వేలంలో 109 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయని వేలం నిర్వహణ అధికారి జి సునీల్ కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని అయ్యప్పరాజుపాలెం, నరసరాజుపాలెం, పెద్దకళ్లగుంట గ్రామాలకు చెందిన రైతులు వేలానికి 545 బేళ్లను వేలానికి తీసుకుని వచ్చారు. అందులో 436 బేళ్లు కొనుగోలయ్యాయి. వివిధ కారణాలతో 109 బేళ్లను తిరస్కరించారు. పొగాకు బేళ్ల నాణ్యత, పరిశుభ్రత చూసుకోవాలని చెప్పారు. ఇతర పదార్ధాలు లేకుండా బేళ్లను తెచ్చుకోవాలని సూచించారు. నాణ్యత ఉంటే మంచి ధర వస్తుందని తెలిపారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.280, కనిష్ట ధర కేజీ రూ.240, సరాసరి ధర కేజీ రూ.258.32గా నమోదైంది. వేలంలో 13 కంపెనీలు చెందిన వ్యాపారులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రభలపై రాజకీయ సందడి

రాజంపల్లి తిరణాళ్లలో రెండు టిడిపి విద్యుత్ ప్రభలు

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని రాజంపల్లి సమీపాన ముసి నది ఒడ్డున ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరుణాల సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా తెలుగుదేశం ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలు, వైసిపి ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభ ఏర్పాటు చేశారు. పొదిలి మండలం కుంచేపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు ఒక విద్యుత్ ప్రభను, వైసిపి నాయకులు ఒక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. రాజంపల్లి టిడిపి నాయకులు వజ్జా శ్రీనివాసరావు, దామా కృష్ణ పనిదపు వెంకటరామయ్య ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభ ఏర్పాటు చేశారు. తెలుగుదేశం విద్యుత్ ప్రభలపై మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, దర్శి టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడారు. వైసిపి ప్రభపై శాసన సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మార్కాపురం వైసిపి ఇన్‌చార్జి అన్నా వెంకటరాంబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ బి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సిఐలు వై రామారావు, వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఎస్ఐలు మురళి, మల్లికార్జున తోపాటు దర్శి, పొదిలి సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఆయా సత్రాల్లో అన్నదానం చేశారు. కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రాజంపల్లిలో వైసీపీ ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ

ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుంటున్న ప్రైవేటు వ్యక్తులు

ప్రజాశక్తి-టంగుటూరు

ఇసుక ట్రాక్టర్లకు కూలీల ద్వారా లోడు చేయించుకొని తీసుకువచ్చి కొత్తగా ఇళ్లు కట్టుకొనే వారికి తక్కువ ధరకే ఇస్తున్నాం. దీని వలన గతంలో ఒక ట్రాక్టర్ ఇసుక ధర కంటే అతి తక్కువ ధరకే ఇస్తున్నామన్నారు. కొందరు అజ్ఞాత వ్యక్తులు ఒంగోలు సంఘమిత్ర వైద్యశాల దగ్గిర ఉండి ఇసుక ట్రాక్టర్లను ఆపి ట్రాక్టర్ డ్రైవర్లను కొట్టి బయ భ్రాంతులకు గురి చేస్తున్నారని కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు సోమవారం గ్రీవెన్ సెల్‌లో పిర్యాదు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయం మేరకు ఒంగోలులో ఇసుకను అతి తక్కువ ధరకే ఇచ్చి వారి ఆశయాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఇసుక మాఫియా తమను వేధిస్తున్నారని వారి నుండి తమకు రక్షణ కల్పించాలని కోరారు. తమకు సహాయం చేయాలని ట్రాక్టర్ డ్రైవర్లు తమ వినతి పత్రంలో కలెక్టర్‌ను కోరారు.

పోక్సో కేసులో ముద్దాయికి రిమాండ్

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని కె ఉప్పలపాడు గ్రామంలో ఇటీవల మైనర్ బాలికపై జరిగిన అసభ్యకరమైన సంఘటనపై పోలీసు స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముద్దాయిని పోలీసులు కేసు నమోదు చేయగా ఆ కేసు దర్యాప్తు చేసిన కనిగిరి డిఎస్‌పి ముద్దాయిని అరెస్టు చేసి కోర్డుకు హాజరు పర్చారు. కోర్డులో ముద్దాయికి 11రోజు రిమాండ్ విదించినట్లు ఎస్ఐ ప్రేమ్‌కుమార్ తెలిపారు.

చలివేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - పర్చూరు

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పర్చూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపిడిఒ వి. ప్రద్యుమ్న కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యాలయల వద్ద వేసవి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ చలివేంద్రాలను పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కె .సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఎ.మస్తాన్ రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామబ్రహ్మం, కోటేశ్వరరావు, పంచాయతీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పర్చూరులో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడిఒ

రేపల్లె : రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎం. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా తహాశీల్దారు మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చీరాల : వేసవి నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు, ప్రయాణికులు వినియోగించుకోవాలని తహాశీల్దారు గోపి కృషి తెలిపారు. తహాశీల్దారు కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహాశీల్దారు మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో వివిధ పనుల కోసం తహాశీల్దారు కార్యాలయం వద్దకు వచ్చిన ప్రజలకు ఈ చలివేంద్రం సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చీరాలలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహాశీల్దారు గోపికృష్ణ

రేపల్లెలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహాశీల్దారు శ్రీనివాసరావు

చలమయ్యను సన్మానిస్తున్న కుమార బాబు

చలమయ్యకు సన్మానం

ప్రజాశక్తి- భట్టిప్రోలు

వాస్తు పండితులు, యునెస్కో వాస్తు అవార్డు గ్రహీత వంగర చలమయ్య సిద్ధాంతిని శ్రీరామ నవమిని పురస్కరించుకొని రేపల్లె దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కుమారబాబు ఘనంగా సత్కరించారు. మండల పరిధిలోని ఐలవరం తాడిపర్తివారివీధిలో నిర్వహించిన శ్రీ రామనవమి ఉత్సవాల సందర్భంగా చలమయ్య సిద్ధాంతిని సన్మానించారు. భట్టిప్రోలు గ్రామానికి చెందిన చలమయ్య సుమారు 40 సంవత్సరాలుగా వాస్తు పండితులుగా వ్యవహరిస్తూ భట్టిప్రోలు పరిసర ప్రాంతాల ప్రజలకు సుపరిచితులు. ఈ కార్యక్రమంలో పులిమి డోలా శివకుమార్, దీపాల ప్రసాద్, డోకుపర్తి గోపాలరావు, అవ్వారు వెంకటేశ్వరరావు, జగ్గారపు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

రమేష్‌ను సన్మానిస్తు న్న మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది

తేలప్రోలు రమేష్‌కు సన్మానం

ప్రజాశక్తి- సంతమాగులూరు

సంతమాగులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమితులైన తేలప్రోలు రమేష్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ సిబ్బంది శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతిర్మయి, ఇఒపిఆర్‌డి శివరాం ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధ ఆరామాలకు పూర్వ వైభవం తీసుకురావాలి

ప్రజాశక్తి- భట్టిప్రోలు

ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రాష్ట్రంలోనున్న 40 బౌద్ధ స్తూపాలకు పూర్వ వైభవం తీసుకురావాలని జపాన్ , శ్రీలంక తెలుగు బౌద్ధ బిక్షవులు యుషి, బోధిహీన్ కోరారు. భట్టిప్రోలులోని బౌద్ధ(ఆరామాన్ని) స్తూపాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు బౌద్ధ స్తూపం వద్ద ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో మొత్తం 40 బౌద్ధ స్తూపాలు ఉన్నట్లు తెలిపారు. ఒక్కొక్క పౌర్ణమి రోజు ఒక్కొక్క స్థూపం వద్ద దీపోత్సవం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు నాలుగు బౌద్ధ స్తూపాల వద్ద దీపోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 12న పౌర్ణమి సందర్భంగా దొనకొండ మండలంలోని చందవరం స్తూపం వద్ద దీపోత్సవం చేయనున్నట్లు తెలిపారు. కోనసీమ అంబేద్కర్ జిల్లా కేంద్రమైన అమలాపురంలో బౌద్ధమత వ్యాప్తి కోసం శాంతి ప్రదేశం నిర్మించనున్నట్లు తెలిపారు. అందుకోసం ప్రభుత్వం రెండు లేదా మూడు ఎకరాల భూమి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్టాకుల క్రాంతి, విశ్రాంత ఎఎస్ఐ సూరిశెట్టి రామారావు, తిరుమలశెట్టి ప్రసన్నకుమాం ్,బచ్చు నవీన్,రావూరి రాజకుమార్, బండి నాగరాజు,బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బౌద్ధ స్తూపంవద్ద ధ్యానం చేస్తున్న బౌద్ధ బిక్షవులు

మున్సిపల్ కమిషనర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి- చీరాల

భారతదేశ మాజీ ఉపప్రధాని డాక్టర్ జగ్జీవన్‌రామ్ జయంతి రోజున ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ కార్యాలయానికి తాళాలు వేసి తమను అగౌరపరిచేలా వ్యవహరించిన చీరాల మున్సిపల్ కమిషనర్ రషీద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకటేష్ మురళిని సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను అన్నీ ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. అయితే చీరాల మున్సిపల్ అధికారులు ఆ ఆదేశాలను పెడచెవిన పెట్టి పట్టణ ప్రథమ పౌరుడుని అవమానించినట్లు తెలిపారు. దీంతో స్పందించిన కలెక్టర్ ఈ ఘటనపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు

ఉచిత కుట్టుశిక్షణ పారంభం

ప్రజాశక్తి- ఇంకొల్లు

శ్రీమాతా మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. స్థానిక రోటరీ భవనంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. బీసీ మరియు ఈ బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు మూడు నెలల పాటు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షకురాలు ఇంటూరి రమణ తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకుబీసీ మరియు బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ల బిందు మాధవిచ శ్రీ మాతా శిశు మహిళా సంఘం అధ్యక్షురాలు కర్రీ శ్రీహరి, కందిమళ్ల అనంతలక్ష్మి, జాగర్లమూడి కవిత, రావి మాధవి, మహిళలు పాల్గొన్నారు .

బల్లికురవ ఎస్ఐగా నాగరాజు

ప్రజాశక్తి - బల్లికురవ

బల్లికురవ ఎస్ఐగా వై. నాగరాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన జివి.చౌదరి బదిలీపై వెళ్లారు. దీంతో బాపట్లలో ఎస్ఐగా పనిచేస్తున్న నాగరాజు బదిలీ బల్లికువరగా ఎస్ఐగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజును టిడిపి నాయకులు మలినిడి గోవిందరావు, హనుమంతరావు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి -యద్దనపూడి

మండల పరిధిలోని పూనూరు గ్రామంలో నూజివీడు సీడ్స్ కంపెనీ ప్రతి నిధులు రైతులకు మొక్కజొన్న పంటపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూనూరు గన్నవరం, చింతగుంతటపాలెం గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ డిఆర్ఎం కె.శివరామయ్య మాట్లాడుతూ విన్నర్ ఎన్ఎంహెచ్ 8352 రకం మొక్కజొన్న విత్తనాలు అధిక దిగుబడులు ఇస్తున్నట్లు తెలిపారు. ఎకరానికి 45 నుంచి 50 క్వింటాళ్ల మేర దిగుబడి వస్తుందన్నారు. ఈ రకం విత్తరనాలు బెట్ట, నెమ్ముకు తట్టుకుంటుందన్నారు. బలమైన వేరు వ్యవస్థ ఉండటం వల్ల బాగా గాలి వీసిన కూడా మొక్క పడకుండా తట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒ తాళ్లూరి సాంబశివరావు, రైతులు జి.రాజా, ఇ,వాసు, సుబ్బారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

గ్రామాల్లో అన్నదానం

ప్రజాశక్తి వేటపాలెం

ప్రజలందరూ శ్రీరామనవమి వేడుకలను స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య తెలిపారు. వేటపాలెం మండలంలోని రామన్నపేట, దేశాయిపేట పంచాయితీ పరిధిలోని శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన పందిళ్ళలను ఎమ్మెల్యే సోమవారం సందర్శించారు ఈ సందర్భంగా పందిళ్ళ వద్ద ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు శ్రీరాముడు చూపిన బాటలోనే నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాసిక వీరభద్రయ్య, వెంగళ భరత్ బాబు, ఉమ్మటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు అనంతరం దేశాయిపేట పంచాయితీలోని విగ్నేశ్వరకాలనీ, రామన్నపేట పంచాయతీలోశ్రీ సీతారామ పందిరి వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతన్‌శివిర్ సదస్సులో మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌సిల విద్య, ఆర్థిక, సామాజిక సాధికారికత అంశాలపై ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో జరిగిన చింతన్ శివిర్ సదస్సుకి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హాజరయ్యారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన డెహ్రాడూన్‌లో ఈ నెల 7, 8 తేదీలలో రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు హాజరయ్యారు. మొదటి రోజు సమావేశంలో వికలాంగుల సంక్షేమం, ఎస్‌సి విద్యార్థులకు పోస్టుమెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఎస్‌సి హాస్టళ్ల నిర్మాణం, మరమ్మతులు, ప్రధానమంత్రి యంగ్ ఎచీవర్స్ స్కాలర్‌షిప్ అవార్డ్స్ వైబ్రంట్ ఇన్ ఇండియా (పిఎం యశస్వి), పీఎం అజయ్, అటల్ వయో అభ్యుదయ యోజన ఏవివైఏవై), ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన (పిఎం ఏజివై) వంటి అంశాలపై ప్రజెంటేషన్, చర్చ జరిగింది. వీటితో పాటు రాష్ట్రాల్లో ఎస్‌సి, ఎస్‌టి రక్షణ చట్టం అమలు, హిజ్రాల సంక్షేమంపై ప్రజెంటేషన్, చర్చలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పాల్గొని చర్చించారు.

రీసర్వేతో భూసమస్యలకు పరిష్కారం

ఉప కలెక్టర్ సహదీద్ వెంకట్ త్రివినాగ్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మాట్లాడుతున్న ఉప కలెక్టర్ సహదీద్

రైతులు రీ-సర్వేలో పాల్గొని సమస్యలకు పరిష్కారం పొందాలని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీద్ వెంకటత్రివినాగ్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలోని భూముల యజమానులకు రీసర్వే పై స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సహదీద్ వెంకట్ త్రివినాగ్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా, హద్దులు, తదితర సమస్యలకు రీ సర్వేలో వేగంగా పరిష్కారం ఉంటుందని అన్నారు. అందుకు సంబంధించి ఆయా గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలో భూ యజమానులు పాల్గొనాలని సూచించారు. రైతులు రీసర్వేపై పూర్తి అవగాహనతో ఉండాలని, అధికారులకు సహకరించాలని అన్నారు. రైతులు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం రీసర్వే నిర్వహిస్తోందన్నారు. రైతులు సహకరించాలని, వారి భూములు, పొలాల వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కాపురం తహశీల్దార్ కె.చిరంజీవి, ఉప తహశీల్దార్ బి.శ్రీనివాసులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియ వేగవంతం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా చేపట్టిన సర్వే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని గ్రామ, వార్డు సచివాలయాల రాష్ట్ర కార్యదర్శి, ఆర్‌టిజిఎస్ సీఈవో కె.భాస్కర్ తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో జరుగుతున్న సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సోమవారం అమరావతి నుంచి రాష్ట్ర కార్యదర్శి వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గహాల సర్వేలో లక్ష్యాలు చేరుకోవాలని రాష్ట్ర కార్యదర్శి తెలిపారు. వర్క్ ఫర్ హోం కింద పనిచేయడానికి ఎంతమంది యువత ఆసక్తిగా ఉన్నారనే అంశంపై దష్టి సారించాలన్నారు. సచివాలయాల సిబ్బంది ద్వారా ఇంటింటా సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను సర్వే వివరాలలో నమోదు చేయాలన్నారు. తద్వారా నకిలీలు అరికట్టవచ్చున్నారు. సర్వే ప్రక్రియలో ప్రతి గహానికీ ఒక ఐడి నెంబర్ కేటాయిస్తే పొరపాట్లు జరిగే అవకాశం ఉండదన్నారు. ఈకేవైసీ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆరేళ్ల లోపు చిన్నారులందరికీ ఆధార్ కార్డు తప్పనిసరిగా వచ్చేలా నమోదు చేయించాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు లేకపోతే తక్షణమే జారీ చేయాలన్నారు. ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో సిబ్బందిని జనరల్ పర్పస్ సచివాలయాల గ్రూప్‌గా ఏర్పాటు చేయాలని పలు సూచనలు చేశారు. మన మిత్ర సర్వే అవగాహన కార్యక్రమాలపై ఈ నెల 15 నుంచి విస్తత ప్రచారం నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా నుంచి జిఎస్‌డబ్ల్యూఎస్ ఇన్చార్జ్ పద్మ, డిఎల్డిఓ పద్మావతి పాల్గొన్నారు.

ఒంగోలులో వాహనాల తనిఖీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వాహనాలు తనిఖీ చేస్తున్న రవాణా శాఖ అధికారులు

డిటిసి సుశీల ఉత్తర్వుల మేరకు రవాణా శాఖ అధికారులు ఒంగోలు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ లేకుండా, నిబంధనలు పాటించకుండా, సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న వాహనాలు 263 తనిఖీ చేశారు. 44 కేసులు నమోదు చేశారు. రూ.1.36 లక్షల అపరాధ రుసుం విధించారు. కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారులు ఎ.కిరణ్ ప్రభాకర్, ఎ.రామచంద్రరావు, ఎల్.సురేంద్ర ప్రసాద్, సహాయ మోటార్ తనిఖీ అధికారులు ధర్మేంద్ర, భానుప్రకాష్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం

- నిర్ధేశిత లక్ష్యాలు పూర్తి చేయాలి
- ఫారం పాండ్స్ నిర్మాణానికి చర్యలు
- అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో పేదలకు నిర్మిస్తున్న గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా ఎంపిడిఓలను, గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి పాల్గొన్నారు. గహనిర్మాణాల పురోగతి, జాతీయ ఉపాధి హామీ అమలు, వర్క్ ఫ్రమ్ హోం సర్వే, సిజిఎస్‌డబ్ల్యుఎస్, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్, పోషణ్ పక్వాడా కార్యక్రమం అమలు, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు, గ్రామ పంచాయతీల వర్గీకరణ సర్వే, జియో కోఆర్డినేట్స్ వంటి అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఏపిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మే 31 నాటికి జిల్లావ్యాప్తంగా 8,839 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, లక్ష్యానికి గానూ ఇంతవరకు కేవలం 2,664 ఇళ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయన్నారు. ప్రస్తుత వేసవిలో ఇళ్ల నిర్మాణానికి అనుకూలమైన వాతావరణం ఉంటుందని, ఇంజనీరింగ్ సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనుకబడిన తరగతులకు చెందిన లబ్ధిదారులకు అందించే అదనపు ఆర్థిక సాయం, ప్రభుత్వం ఉచితంగా అందించే ఇసుక, రాయితీపై అందించే సిమెంట్, నిర్మాణ సామాగ్రి వంటి విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కలిగించాలన్నారు. ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం అయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు.

నేటి నుంచి పోషణ్ పఖ్వాడా

జిల్లాలో పిల్లలు, మహిళల పోషకాహార స్థితిలో మెరుగుదల సాధించడానికి ఈ నెల 8 నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోషణ్ పఖ్వాడా కార్యక్రమాన్ని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. బేబీ పుట్టిన తరువాత మొదటి వెయ్యి రోజులపై దష్టి పెట్టడం, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, కౌమారదశలో ఉన్న బాలికలు, ఆరు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచటం ముఖ్య ఉద్ధేశ్యమని తెలిపారు.

లక్ష్యం మేరకు ఫారం పాండ్స్ నిర్మాణం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ అమలులో భాగంగా రాబోవు మూడు నెలలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యం మేరకు ఫారం పాండ్ల నిర్మాణం పూర్తి చేయటానికి క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9,500 ఫారం పాండ్ల నిర్మాణాలు లక్ష్యం కాగా ఈ వారం ప్రతి గ్రామ పంచాయతీలో ఒక ఫారం పాండ్ నిర్మాణం పూర్తి చేసేలా ఫీల్డ్ అసిస్టెంట్స్ కషి చేయాలన్నారు. డిఎల్‌డిఓలు, ఎంపిడిఓ లు క్షేత్ర స్థాయిలో పర్యటించి వర్క్ ఫ్రమ్ హోం సర్వే యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీనివాసప్రసాద్, డ్వామా పీడీ జి.జోసఫ్‌కుమార్, డిపిఓ జి.వెంకటనాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ బాల శంకరరావు, సిపిఓ డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్పాట్ వాల్యుయేషన్ పటిష్టంగా చేపట్టండి

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పదోతరగతి మూల్యాంకన ప్రక్రియను పటిష్టంగా చేపట్టాలని, పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా తగిన సదుపాయాలను కల్పించాలని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా ఆదేశించారు. ఒంగోలు డిఆర్‌ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదోతరగతి మూల్యాంకన ప్రక్రియను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పాట్ వాల్యుయేషన్‌లో పాల్గొంటున్న ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా వారికి తగిన సదుపాయాలను కల్పించాలన్నారు. మూల్యాంకన ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఇఓ, ఎగ్జామ్స్ ఏసి కె.శివ కుమార్, ఇతర సిబ్బంది ఉన్నారు.

12వ పిఆర్సీ కమిషన్‌ను నియమించాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వం తక్షణమే 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నాడు స్థానిక పులి వెంకటరెడ్డి కాలనీలోని పున్నయ్య భవన్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం.రామకష్ణ, జనరల్ సెక్రటరీ కంచర్ల సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా చిల్లర శ్రీరామమూర్తిని అసోసియేషన్ ఉపాధ్యక్షుని గా నామినేషన్ పద్ధతిన ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు పరిటాల సుబ్బారావు, మహబూబ్ సుభాని, మన్నం హనుమంతరావు మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

అర్జీలపై నిర్లక్ష్యాన్ని సహించను

- ప్రభుత్వం దృష్టికి సాంకేతిక సమస్యలు
- కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

మీకోసం కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ఆమె సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకోసం కార్యక్రమానికి ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తుండటంతో ప్రతిఒక్క అర్జీపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. వచ్చి అర్జీలను నిర్ధేశించిన గడవులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితులలోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రతి రోజూ లాగిన్ అయి ఆన్‌లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని తెలిపారు. సాంకేతిక సమస్యలతో క్షేత్ర స్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, మాధురి, డిప్యూటీ కలెక్టర్ పార్ధసారిధి,. వివిద శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

పశువులకు నష్టం జరగకుండా జాగ్రత్తలు

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్

వేసవిలో పశువులకు ఎలాంటి నష్టం జరగకుండా వాటి పోషకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచించారు. పశు గ్రాసం షెడ్ల నిర్వహణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. ఈ దిశగా అవగాహన కల్పించేలా పశుసంవర్ధక శాఖ ప్రచురించిన ప్రత్యేక పోస్టర్లను సోమవారం గ్రీవెన్స్ హాలులో ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.ఓబులేసు, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కె.బేబీ రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.